మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 22
పేజీలు : 4

శుక్రవారం 08.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం

దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :

8919710365 కు కాల్ చేయండి

## మామూళ్లకు అడ్డాగా...

# ఆర్టీవో కార్యాలయాలు

**• పైసా లేనిదే పని కాదు • తరచూ ఏసీబీ లకు పట్టుబడుతున్న సిబ్బంది**






**టిమీడియా, ఆగస్టు7,ఉమ్మడి ఆదిలాబాద్ :** పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయంలో జూన్? 26న ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ప్రత్యేకంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వాహనదారుల నుంచి ఇక్కడి సిబ్బంది డబ్బులు గుంజుతున్నారనే ఆరోపణలతో సోదారు జరిపారు. రికార్డుల్లో లేని రూ.60,450లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు ఏజెంట్లను పట్టుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఇదే పెద్దపల్లి ఆర్టీఏ కార్యాలయం బిల్డింగ్?పైకి ఎక్కి ఓ లారీ డ్రైవర్? విద్యుత్తు తీగలను పట్టుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. నెలకు ఒక్కో లారీకి రూ.8వేలు అడుగుతున్నారని వాపోయాడు.29 మే 2024న కరీంనగర్ ఆర్టీవో కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఇక్కడి సిబ్బందిపై ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదులతో ఈ తనిఖీలు చేపట్టారు. మామూళ్లకు అడ్డాగా ఇక్కడి కార్యాలయం మారిందనే ఆరోపణలున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ వాహన తనిఖీ అధికారి వాహనదారులను ఆపి గూగుల్‌పే ద్వారా డబ్బులు వసూలు చేశారనే ఫిర్యాదుతో అతన్ని బదిలీ చేశారు. గతంలోనూ ఇక్కడ పనిచేసిన కొందరు సిబ్బందిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారాయి. ముఖ్యంగా వీటి వద్ద దళారులు అడ్డా వేసి దర్జాగా ప్రతిరోజు మామూళ్లను దండుకుంటున్నారు. వాహన రిజిస్ట్రేషన్ మొదలు ప్రతి పత్రానికి ఇక్కడ మామూలు చెల్లించుకోవాల్సిందే. పేరుకే ఆన్?లైన్ విధానం. అంతా నడిపించేది మాత్రం ఏజెంట్ల రూపంలో ఉన్న దళారులు. వారి కనుసన్నల్లోనే అధికారులు పని చేస్తున్నారు. నేరుగా వెళ్లిన వారిక ఏదో ఒక కారణం చెప్పి తిరకాసు పెడతారు.

### వాహనాలు విడిపించేందుకు పైరవీలు

ప్రతి కార్యాలయం వద్ద దాదాపుగా 40-60 మంది ఏజెంట్లు ఉంటారు. ఈ కార్యాలయాల్లో వచ్చే లంచాలపైనే ఆధారపడుతూ రోజుకు ఒక్కో ఏజెంట్ ఆర్టీఏ కార్యాలయంలోని అటెండర్ మొదలు ఉన్నతాధికారి వరకు రోజంతా జరిగిన దస్త్రాల లావాదేవీలు, రిజిస్ట్రేషన్? ఆధారంగా వచ్చిన వసూళ్లను లెక్కించి వాటిని వాటాలుగా చేసి పంచుకుంటారు. ఇక పట్టుబటిన వాహనాన్ని విడిపించేందుకు కొందరు పైరవీలు చేసి వేల రూపాయలను వసూలు చేసి అధికారులకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారు. అనిశా అధికారులు చేపడుతున్న సోదాల్లోనూ కేవలం రికార్డులను మాత్రమే పరిశీలిస్తున్నారు. ప్రతీది ఆన్‌లైన్ విధానం అవడం వల్ల రికార్డులంతా పక్కాగానే ఉంటాయి. కానీ అసలు సిబ్బంది పనితీరుతోపాటు వారి చేతివాటాలను గమనించాలి. అక్కడికి వచ్చిన వాహనదారులను బహిరంగంగా విచారిస్తేనే ఎన్నో విషయాలు బయటకు వస్తాయి. అదే కాకుండా అక్కడికి వచ్చిన వారిలో దళారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. వారి వెనుక ఎవరున్నారో తెలుసుకోవాలి.

### అలా చేస్తే ఆధారాలు దొరకడం కష్టం

వాహనాలను తనిఖీ చేసే తీరు డ్రైవింగ్ ట్రాక్ వద్ద చేపట్టే ట్రైనింగ్, లెర్నింగ్ లైసెన్స్ సమయంలో పరీక్షల నిర్వహణ మొదలగు అన్నీ అంశాలను పక్కాగా పర్యవేక్షించాలి. అవేవి జరపకుండా కేవలం రికార్డులు పరిశీలించడం వల్ల అవినీతికి సంబంధించిన ఆధారాలు దొరకడం చాలా కష్టం. తాజాగా జగిత్యాలలో కూడా పట్టుకున్న జేసీబీ వాహనాన్ని ఇచ్చేందుకు డబ్బులు తీసుకుంటూ ఆర్టీఏ అధికారి చిక్కారు. నిబంధనలకు విరుద్ధంగా రికార్డులతో పనిలేకుండా చేతి వాటాలు చూపిస్తున్నారు అనేందుకు ఈ ఘటనే నిదర్శనం. గతంలోనూ అనిశా అధికారులకు పలువురు ఆర్టీఏ కార్యాలయ సిబ్బంది పట్టుబడినా పరిస్థితి, పనితీరుతో మార్పు రావడం లేదు.

## జైలు నుంచి బయటకు వస్తా

# అందరి లెక్కలు తేలుస్తా

**2018 నుంచి ఇప్పటివరకురూ.20 కోట్ల సంపాదన**




**టిమీడియా, ఆగస్టు7,హైదరాబాద్ బ్యూరో :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు ఈ కేసులో ఏడు ఎఫ్?ఐఆర్?లు నమోదు కాగా, 26 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా అరెస్టైన వారిలో వైద్యులు అనుశ్రీ, రమ్య, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో అనస్తీషియన్ రవి, తమ పిల్లలను విక్రయించిన ముగ్గురు తల్లిదండ్రులు, ఇద్దరు ఏజెంట్లను పోలీసులు అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. అనంతరం రిమాండ్?కు తరలించారు.వారిద్దరే నమ్రతకు కుడి, ఎడమ భుజం : కల్యాణి, ధనశ్రీ సంతోషి కస్టడీ నేటితో ముగియనుండటంతో వైద్య పరీక్షలు నిర్వహించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కస్టడీలో భాగంగా కల్యాణికి ఒడిశా, విశాఖకు చెందిన పిల్లల అక్రమ రవాణా ముఠాతో సంబంధాలున్నట్లు గుర్తించారు. హైదరాబాద్ నుంచి నమ్రత పంపిన దంపతుల స్పెర్మ్, అండాలు సేకరించే పని చేసినట్లు పోలీసుల ముందు కల్యాణి ఒప్పుకుంది. సరోగసీ విజయవంతంగా ప్రారంభించామన్న సమాచారం నుంచి బిడ్డ పుట్టే వరకు ఫాలో అప్ చేసే బాధ్యత అంతా తనదేనని విచారణలో వెల్లడించింది. తాను చేసిన పనికి గానూ నమ్రత మహారాణిపేటలోని ఓ ఫ్లాట్ ఇచ్చినట్లు పేర్కొంది. సరోగసిలో నమ్రత వద్దకు వచ్చిన దంపతుల ఫొటోలు పంపితే వారికి దగ్గర పోలికలు ఉండే వారి నుంచి శిశువుని విక్రయించే వాళ్లమని పోలీసుల ఎదుట ఒప్పుకుంది.నమ్రతకు విశాఖపట్నానికి చెందిన కల్యాణి కుడిభుజంగా ఉంటే, సంగారెడ్డికి చెందిన ధనశ్రీ సంతోషి ఎడమభుజంగా వ్యవహరించింది. అమీర్?పేట ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉంటూ 16 మంది ఏజెంట్లను ఏర్పాటు చేసుకుంది. ఆ ఏజెంట్ల ద్వారా హైదరాబాద్, కోల్‌కతా, భువనేశ్వర్, ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పిల్లల్ని కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. సుదూర ప్రాంతాల్లోని ప్రసూతి ఆస్పత్రులు ఎక్కువ మంది పిల్లలు ఉన్న దంపతులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నట్లు గుర్తించారు. నమ్రత శిశువును కొని ఇచ్చినందుకు రూ.లక్ష ఇస్తే ధనశ్రీ సంతోషి మాత్రం రూ.50 వేలు వారికి ఇచ్చి చేతులు దులుపుకుందని తేలింది. కొన్నేళ్లుగా ధనశ్రీ సంతోషికి రూ.కోట్లల్లో నగదు బదిలీ చేసినట్లు పోలీసుల కస్టడీ విచారణలో ధనశ్రీ వెల్లడించింది.

### వేరే వైద్యురాలి లెటర్? హెడ్?ల వాడకం

గోపాలపురం పోలీసుల దర్యాప్తు చేస్తుండగానే బాధితులు ఒక్కొక్కరిగా ఫిర్యాదు చేస్తున్నారు. విచారణలో నమ్రత అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. సికింద్రాబాద్‌కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కన్సల్‌టెంట్‌గా పని చేసిన 86 ఏళ్ల వైద్యురాలి లెటర్‌హెడ్‌లు నమ్రత వినియోగించింది. వైద్యురాలి లెటర్‌హెడ్‌పై మందులు, ఇంజెక్షన్లు రాసి ఇచ్చింది. విషయం తెలుసుకున్న సదరు వైద్యురాలు సృష్టి కేంద్రంతో తనకు ఏ సంబంధం లేదని, ఎప్పుడూ పని చేయలేదని పేర్కొంది. ఘటనపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నమ్రతపై గోపాలపురంలోనే మరో ఎఫ్ఐఆర్ నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రూ.20 కోట్లు వసూలు

2018 నుంచి భారీగా పెరిగిన నమ్రత ఆస్తులపై పోలీసులు దృష్టి సారించారు. ఆమె ఆస్తుల వివరాలు కోరుతూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు లేఖ రాశారు. నమ్రతకు 8 ప్రముఖ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. భారీగా ఫిక్స్?డ్ డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు. దర్యాప్తులో రూ.కోట్లల్లో లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. సంతోషి, కల్యాణి, తన కుమారుడు జయంత్ కృష్ణ ఖాతాలకు భారీగా నగదు లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ప్రస్తుతం నమ్రత, సంతోషి బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఇప్పటి వరకు 40 నుంచి 50 మంది దంపతులను నమ్రత మోసం చేశారు. వారి నుంచి సుమారు రూ.20 కోట్లు వసూలు చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

### మరోసారి కస్టడీలోకి నమ్రత?

పవిత్రమైన వైద్య వృత్తిలో ఉంటూ తప్పు చేశాననే ప్రాయశ్చిత్తం కించిత్తు నమ్రతలో కనిపించలేదు. అరెస్టు అయి విచారణ ఎదుర్కొంటున్నా పద్ధతి మార్చుకోకపోవడమే గాక జైలు నుంచి బయటకు రాగానే అందరి లెక్కలు తేలుస్తానంటూ చెబుతున్నారు.

## డాక్టర్ నమ్రత

## బ్యాంక్ అకౌంట్లు సీజ్




**టిమీడియా, ఆగస్టు7,సికింద్రాబాద్:** సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తోంది. ఇప్పటికే ఈ కేసులో అరెస్టుల సంఖ్య 24కు చేరింది. పోలీసులు దర్యాప్తును మరింత ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా అక్రమాల 'సృష్టి' కి కారకురాలైన ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత నుంచి తాజాగా కీలక విషయాలు రాబట్టారు. డాక్టర్ నమ్రత అక్రమంగా సంపాదించిన సొమ్ముకు సంబంధించిన వివరాలను గుర్తించేపనిలో పడ్డారు.ఇప్పటికే ఏ1 నమ్రతకు చెందిన 8 బ్యాంకు ఖాతాలను పోలీసులు సీజ్ చేశారు. బ్యాంకు లాకర్లు, ఖాతాల్లో సుమారు రూ.30 కోట్ల విలువైన ఆస్తులను దాచినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. దీంతో 2018 నుంచి ఆమె జరిపిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులకు గోపాలపురం పోలీసులు లేఖ రాశారు.సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ కేసులో ప్రధాన నిందిరాలిగా ఉన్న డాక్టర్ నమ్రత పోలీసు కస్టడీలో కీలక వివరాలు వెల్లడించారు. సరోగసి పేరిట 80 మంది శిశువులను విక్రయించినట్లు ఆమె విచారణలో అంగీకరించారు. పేద, గిరిజన కుటుంబాలకు డబ్బాశ చూపి పిల్లలను కొనుగోలు చేశానని.. అనంతరం సంతానం లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టారని చెప్పి లక్షల రూపాయలకు అమ్ముకున్నానని దర్యాప్తులో వెల్లడించారు.కాగా, మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పిల్లలను అపహరించే గ్యాంగులతో డాక్టర్ నమ్రతకు సంబంధాలు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరి నుంచి రూ.3-5 లక్షలకు శిశువులను కొనుగోలు చేసి.. సరోగసి పేరుతో దంపతులకు రూ.18 లక్షలు, రూ.25 లక్షలు, రూ.50 లక్షలు ఇలా భారీ మొత్తాలకు అమ్ముకున్నట్లు అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే, సృష్టి క్లినిక్ నుంచి స్వాధీనం చేసుకున్న రికార్డుల ఆధారంగా 200 మంది దంపతుల రిజిస్ట్రేషన్ వివరాలను పోలీసులు సేకరించారు. వీరి వివరాలను రాబట్టే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు.

# రిజర్వేషన్లపై కిషన్ రెడ్డి చట్టం చదవాలి

### సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు



**టిమీడియా, ఆగస్టు7,ఢిల్లీ:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కిషన్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కిషన్‌రెడ్డి ముందుగా చట్టం చదవాలని సూచించారు. రాజకీయ ఓబీసీ రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణ లేదని స్పష్టం చేశారు. బీసీఈకి ఇప్పటికే 4శాతం రిజర్వేషన్లు ఉన్నాయని తేల్చిచెప్పారు. కొత్తగా పదిశాతం రిజర్వేషన్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని ప్రశ్నల వర్షం కురిపించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం తాము పోరాడుతామని ఉద్ఘాటించారు.గురువారంఢిల్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తామని తెలిపారు. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇవ్వకుంటే.. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి చేసినట్లుగా భావిస్తామని పేర్కొన్నారు. 42శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న అన్ని మార్గాలను ప్రయత్నించామని చెప్పుకొచ్చారు.బీసీ రిజర్వేషన్లపై ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలని సూచించారు.తమ కమిట్‌మెంట్‌కు బీజేపీ సర్టిఫికెట్ అవసరం లేదని తెలిపారు. ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టడం బీఆర్ఎస్ నైజమని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు తమ దగ్గర 3 మార్గాలు ఉన్నాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపే వరకు వేచి చూస్తామని పేర్కొన్నారు.జీవో ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లమని తెలిపారు. పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లమని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. కోర్టు చెప్పినట్టే సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.మరోవైపు గురువారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ సమావేశం అయ్యారు. పార్లమెంటులోని మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో సీఎంతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఖర్గేతో రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండాసురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు.

## మునిగిన హైదరాబాద్

4లో..

## ట్రంప్ సుంకాల ఎఫెక్ట్

### అమాంతం పెరిగిన బంగారం ధర



**టీ మీడియా,ఆగస్ట్ 7,ఢిల్లీ బ్యూరో:** అమెరికా 50శాతం సుంకాల ప్రభావంతో ఒక్క రోజులోనే బంగారం ధర రికార్డ్ స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల బంగారం ధర గురువారం రూ.3,600 పెరిగి రూ. 1,02,620కు చేరుకుంది. ట్రంప్ సుంకాల ప్రటనల నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా బంగారాన్ని భావించడం వల్లే ఈ పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు.ఆల్ ఇండియా సారాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధాని దిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం బుధవారం రూ. 99,020 వద్ద ముగిసింది. గురువారం నాటికి ఇది రూ. 3,600 పెరిగి రూ. 1,02,620కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ. 3,600 పెరిగి రూ. 1,02,200కి (పన్నులు కలిపి) పెరిగింది. ఇది బుధవారం రూ. 98,600 వద్ద ముగిసింది.మరోవైపు వెండి ధర కూడా భారీగానే పెరిగింది. కిలో వెండి ధర గురువారం రూ. 1,500 పెరిగి రూ. 1,14,000కు చేరింది (పన్నులతో సహా). బుధవారం కిలో వెండి ధర రూ. 1,12,500గా నమోదు అయింది. అదే న్యూయార్క్‌లో స్పాట్ గోల్డ్ ధర 9.76 డాలర్లు పెరిగి ఔన్సుకు 3,379.15 డాలర్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ వెండి ధర 1.37 శాతం పెరిగి ఔన్సుకు 38.34డాలర్లకు చేరింది.అమెరికా అదనంగా 25 శాతం సుంకాలు విధించడం వల్ల బంగారం ధరలు వారాంతపు గరిష్ఠ స్థాయికి చేరాయని హెచ్?ఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ అనలిస్టు సౌమిల్ గాంధీ అన్నారు. వాణిజ్య అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తులైన బంగారాన్ని ఆశ్రయిస్తున్నారని చెప్పారు. ఇదే బంగారం ధర పెరగడానికి కారణమని తెలిపారు.చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని మరో అనలిస్ట్ ప్రవీణ్‌సింగ్ పేర్కొన్నారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, డాలర్ విలువ క్షీణించడం వంటివి కూడా బంగారం వైపు పెట్టుబడులు మళ్లడానికి కారణమని తెలిపారు

# బీసీ రిజర్వేషన్లను.. బీజేపీ అడ్డుకుంటోంది

## సీఎం రేవంత్ రెడ్డి




**టీ మీడియా,ఆగస్టు 7ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. నిన్న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. అయితే మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఇవాళ(గురువారం) మీడియాతో మాట్లాడారు.

### బీజేపీ అడ్డుకుంటుంది..

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.

### కులగణన వివరణ..

కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని %దీ=ూ% చట్టం చేసిందని, %దీ=ూ% చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.

### మద్దతుకు ధన్యవాదాలు ..

నిన్నటి ధర్నాకు 100 మందికిపైగా ఎంపీలు మద్దతు ప్రకటించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే.. ధర్నాకు మద్దతు తెలిపిన డీఎంకే, ఎన్సీపీ ఎస్పీ ఇతర పార్టీల నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అందరూ జంతర్ మంతర్ నిరసన కార్యక్రమంలో కులాలకు అతీతంగా పాల్గొన్నారని తెలిపారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు.

### కిషన్ రెడ్డికి కౌంటర్..

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

---


## సిట్ ముందుకు బండి సంజయ్..

### -ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ



**టిమీడియా, ఆగస్టు7,హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు నేతలను విచారించిన సిట్ వారి నుంచి వాంగ్మూలాలను సేకరించిన విషయం తెలిసిందే.. అయితే తాజాగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సిట్ విచారించనుంది.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సిట్ అధికారులు విచారించనున్నారు. అనంతరం ఆయన వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేయనుంది. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ విచారణపై గురువారంకేంద్ర హోం శాఖ అధికారులు ఆయనతో భేటీ అయ్యారు. కేంద్ర హోం శాఖ అధికారులు ఫోన్ ట్యాపింగ్ విచారణపై ఆయనతో చర్చింస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ భేటీలో మాజీ పోలీస్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నట్లు సమాచారం.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందన్న ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగుతుంది. అయితే గతంలో తన ఫోన్, బంధువుల ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని బండి సంజయ్ ఆరోపించారు. ఇప్పటికే పలువురిని విచారించిన సిట్ ఆయన చేసిన ఆరోపణలపై బండి సంజయ్‌ను విచారించనుంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఉన్న విషయం తెలిసిందే.

## ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన లక్ష్మీకాంత్ రెడ్డి



**టీ మీడియా, ఆగస్టు 7 ,ఆత్మకూరు:**ఆత్మకూరు మండల కేంద్రంలోని 5 వార్డు ఇందిరానగర్ కాలనీలో ఐమాక్స్ లైటు ప్రారంభించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి.ఇందిరానగర్ కాలనీకి చెందిన బిజెపి జిల్లా నాయకులు బోరెల్లి రాము, మండల ఉపాధ్యక్షుడు దండు రవి కాలనీలో ఇబ్బందిగా ఉంది అని అడిగిన వెంటనే సొంత నిధులతో ఐమాక్స్ లైట్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు అవుతున్న ఎన్నో సంక్షేమ పథకాలకు నిధులు ఇస్తుంది కానీ ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 పైగా ఉన్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలోఅమలు కావాలంటే స్థానిక ఎలక్షన్లో బిజెపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం లో బిజెపిని బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయడంలో భాగంగా ఇక్కడ సొంత నిధులతో ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది. మంత్రి వాకిటి శ్రీహరి ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ చేస్తానని, 50 పడకల హాస్పిటల్ నిర్మిస్తానని, జూరాల నుంచి గద్వాల్ కు బ్రిడ్జ్ నిర్మిస్తానని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేదంటే బిజెపి తీవ్రస్థాయిలో ఉద్యమిస్తుందని హెచ్చరించారు. తర్వాత అక్కడ కాలనీవాసులు లక్ష్మీకాంత్ అన్న కు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆంజనేయులు ముదిరాజ్ , మండల ప్రధాన కార్యదర్శి ఎల్లన్న ,మండల ఉపాధ్యక్షులు పోలేల రాజు, కార్యదర్శి, సాయికుమార్, మాజీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా నాయకులు ఆనంద్, మేడపల్లి మాసన్న , అశోక్ నంద, బాలరాజు యాదవ్, ఆరేపల్లి వెంకటేష్ ,మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి , లక్ష్మణ్ , సహదేవుడు , బూత్ అధ్యక్షులు బాలస్వామి , రాఘవేందర్ రెడ్డి , బల్వీర్ , శ్రీనివాసులు, చిన్న బంద భాస్కర్, శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, కార్యకర్తలు ఇతరులు పాల్గొనడం జరిగింది.

## ఫిషరీస్ కాలేజీని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా ,ఆగస్టు 7 పెబ్బేరు:**పెబ్బేరు మండలంలోని నూతనంగా ఫిషరీస్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా సకారం గారిని మర్యాదపూర్వకంగా కలిసి కాలేజీ సమస్యలు పలు సమస్యలు చర్చించి కాలేజీ సమస్యలు ఎమ్మెల్యే మెగా రెడ్డిగారి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కరిస్తామని కాలేజీ ప్రిన్సిపాల్ గారికిచెప్పడం జరిగింది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు . ప్రిన్సిపల్ గారు ఎన్ హెచ్ రోడ్డు 44 నుండి కాలేజీ వరకు రోడ్డు చాలా ఇబ్బందిగా ఉంది త్వరగా చేయవలసిందిగా కోరడమైనది ఇట్టి విషయం ఎమ్మెల్యే గారు దృష్టికి తీసుకుపోయి కాంట్రాక్టర్ ను త్వరగా రోడ్డు వేయడానికి కృషి చేస్తామని ప్రిన్సిపాల్ కు చెప్పటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ యుగంధర్ రెడ్డి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొనడం జరిగింది

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

### - కొలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, ఆగస్టు7,మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బౌరంపేట్ వాసులు - దుద్దు నర్సింగ్ రావు కి- రూ. 30,000/- , 126- డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు సర్వేపల్లి పద్మ కి రూ. 60,000/- , బాచుపల్లి వాసులు పద్మజ డిక్కల గారికి రూ. 60,000/- , 132 డివిజన్ సుచిత్ర వాసులకు నారెడ్ల మధుసూదన్ రెడ్డి కి రూ. 60,000/- , బాచుపల్లి వాసులు కమ్మని దామోదర్ కి రూ. 20,000/- మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మారక పురస్కారాల ప్రధానోత్సవం



**టీ మీడియా,ఆగస్టు 7,రామగుండం ప్రతినిధి:**గోదావరిఖని మెయిన్ చౌరస్తా సింగరేణి ఎస్సీ,ఎస్టీ స్ఫూర్తి భవన్ లో,డప్పు నాట్యాచార్యులు జనరంజని కళా సంస్థ వ్యవస్థాపకులు అమర కళాకారులు కనకం అంకుస్ 18వ వర్ధంతి సభ కనకం కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమ సభలో కళాకారులు ముందుగా కనకం అంకూస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు. మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.కనకం అంకూస్ స్మారక పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది.రేణిగుంట్ల రాజమౌళి,లెల్లెల వెంకటేశ్వరరావు,తాటిపాముల నరసయ్య,పాలపర్తి నాగరాజు,కొట్టే సాంబరాజు, పుల్లూరి సంతోష్,లను పురస్కారాలతో సన్మానించినారు.కళా సమాఖ్య సలహాదారులు కాసుపాక రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కనకం అంకూస్ కుమారుడు గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య,ప్రధాన కార్యదర్శి మాదశ్రీనివాస్, ఉపాధ్యక్షులు సోగాల వెంకటి,ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్,అట్లా జగ్గయ్య,వీరేందర్,బీరుక లక్ష్మణ్,పరమాత్మ,నూకల మొండి,సలిగంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## మూడురోజులు భారీ వర్షాలు.

### . ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



**టిమీడియా, ఆగస్టు7,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం నల్గొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.శనివారం నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, భువనగిరిలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది. అత్యధికంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 7.2 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది.



## చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి

### -పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్


**టిమీడియా, ఆగస్టు7,ఆలేరు :** ప్రభుత్వం చేనేత రంగానికి పెద్ద పీట వేయాలని ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పాశికంటి శ్రీనివాస్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక సిల్క్ నగర్ కాలనీ సమీపంలో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చేనేత కళాకారులను చేనేత వస్త్రాలతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించి, చేనేత ఔన్నత్యాన్ని చాటాలన్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయా సాధన కోసం పద్మశాలీలు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు బింగి నరసింహులు, ఆడెపు బాలస్వామి, బేతి రాములు, చిక్క శ్రవణ్ కుమార్, మెరుగు శ్రీధర్, చింతకింది ప్రకాష్, బడుగు జహంగీర్, మెరు కృష్ణ, ఎలా వెంకటేష్, చంద్రమౌళి, చింతకింది వెంకటేశ్వర్లు, గుజ్జ అశోక్, బేతి శ్రీనివాస్, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతపై ఎమ్మెల్యే వాటర్ బాటిల్‌తో దాడి.



**టిమీడియా, ఆగస్టు7,కొమురంభీం ఆసిఫాబాద్ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. అయితే, పలు చోట్ల ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఇలాంటి పరిస్థితే ఎదురైంది. కొమురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ రైతు వేదిక వద్ద జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. అయితే, పలు చోట్ల ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఇలాంటి పరిస్థితే ఎదురైంది. కొమురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ రైతు వేదిక వద్ద జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మి, కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మాట మాట పెరిగి.. తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలో సహనం కోల్పోయిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి.. శ్యామ్ నాయక్‌పై వాటర్ బాటిల్‌తో దాడి చేశారు. ఆయనపైకి వాటర్ బాటిల్లతో విసరడంతో అధికారులు, స్థానిక నేతలు అడ్డుకున్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి శుభకార్యాల ఆహ్వానాలు



**టీ మీడియా, ఆగస్టు 7,మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## సమస్యలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**టీ మీడియా,ఆగస్టు 7, అమరచింత :**వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో సమస్యలు తీష్ట వేశాయని బిజెపి నాయకులు దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. 9వ వార్డులో వారు పర్యటించారు. వార్డులోని మురుగు నీరు అంతా ఒకే దగ్గర చేరి దుర్గంధం వెదజల్లుతుండడంతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రివేళ లైట్లు లేక విష పురుగులు ఎక్కడ కాటు వేస్తాయి అని భయంతో బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నామని మహిళలు వాపోయారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మురుగు వద్ద జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ కు గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. వార్డులో సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇక్కడ ఉన్న స్తంభానికి వీధిలైటు వేయాలని అలాగే మొరుగు తొలగించి చెత్తాచెదారాన్ని తొలగించి కాలనీవాసులను వ్యాధుల నుండి రక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంగ అనిల్, వంశీ రఘురామిరెడ్డి తిరుపతిరెడ్డి, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి

### -మంజూరు చేయించినమంత్రి శ్రీధర్ బాబు

**టీ మీడియా,ఆగస్ట్ 7,మంథని:** మంథని నియోజకవర్గం లోని ముత్తార%శీ% మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పునగుర్తి సరోజన రూ 2,50,000 అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన ( 2,50,000నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు లిమంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సీఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త వీరికి 2 లక్షల 50 వేల మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. చికిత్స కోసం 2,50,000 వేల మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు గారికి... వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి అండ



**టీ మీడియా, ఆగస్టు, 7,ఎండపల్లి:** మండలంలోని గుల్లకోట గ్రామంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో గురువారం సన్నాహక సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి అండ దండ అనివారిదేకీలకమైన పాత్ర అని వారు లేనిదే నాయకులు లేరు అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మద్దుల గోపాల్ రెడ్డి,గెలు శ్రీనివాస్,బిసత్యం, బిఅంజయ్య, గాజులవిజయ్, పూదరి రమేష్, మల్లేష్, చైర్మన్ లు వైస్ చైర్మన్ డైరక్టర్ లు,గ్రామశాఖ అధ్యక్షులుమండల నాయకులు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయం పునః నిర్మాణ పనులు

**-శంకుస్థాపనలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**టీ మీడియా, ఆగస్టు 7,మేడ్చల్:**జగద్గిరిగుట్ట 126 డివిజన్ బీరప్ప నగర్ లోని పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనులల్లో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ అమ్మవారి దయతో దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని, అన్న దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటెష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, బండ మహేందర్, మెట్ల శ్రీను, చారి, విఠల్, నర్సింహా రెడ్డి, బ్రహ్మానంద చారి, సాజిద్, విఘ్నేష్, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో రైతు మృతి

**-అధికారుల నిర్లక్ష్యమే కారణం**

**టీ మీడియా ,ఆగస్టు 7, అమరచింత :**అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామ శివారులో విద్యుత్ షాక్ తో తిరుపతయ్య (60) రైతు మృతి చెందారు. పత్తి చేనులో పొలంలో నాగలితో దున్నుతుండగా విరిగిపడిన విద్యుత్ స్తంభాన్ని గమనించకుండా కరెంటు తీగల పట్టుకోవడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటన స్థలంలోని అక్కడికక్కడే తిరుపతయ్య మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. విరిగిపడిన విద్యుత్ స్తంభాన్ని సకాలంలో అధికారులు సరి చేయకపోవడమే అధికారుల నిర్లక్ష్యం ఈ ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## రైతుల బాధలు తీర్చిన దేశాయి ప్రకాశ్ రెడ్డి




**టీ మీడియా, ఆగస్టు 7, అమరచింత** :వనపర్తి జిల్లా అమరచింత మండలం భూత్పూర్ రిజర్వాయర్ లెఫ్ట్ కెనాల్ లో సిల్ట్ జమ్ము మొలవడం ద్వారా కెనాల్ లో వాటర్ జామ్ అయింది. దీని వలన పామిరెడ్డిపల్లి అమరచింత పిన్నంచెర్ల వరకు సాగునీరు రావడంలేదని మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి కి రైతులు కలవడం జరిగింది. వెంటనే రైతుల బాధలు తెలుసుకొని తన సొంత డబ్బుతో కాలువలో ఉన్న జమ్మును తీశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డిఈ సతీష్ కుమార్, ఏ ఈ ఈ బాలకృష్ణ రాఘవేందర్ వర్క్ ఇన్స్పెక్టర్ ఫారుక్ భాస్కర్ మరియు ఆయకట్టు రైతులు వెంకట్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**టీ మీడియా, ఆగస్టు 7,మేడ్చల్:**జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధి బీరప్ప నగర్ టెంపుల్ రోడ్, జగద్గిరి నగర్ రోడ్ నెం.1 కాలనీలలో సుమారు 25.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటెష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, బండ మహేందర్, మెట్ల శ్రీను, చారి, విఠల్, నర్సింహా రెడ్డి, బ్రహ్మానంద చారి, సాజిద్, విఘ్నేష్, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలల్లో భగవద్గీత పుస్తకాల పంపిణీ



**టీ,మీడియా,ఆగష్టు 7,ఎండపల్లి:** చిన్నారి అనె రిషిక పుట్టినరోజు సందర్భంగా చర్లపల్లి గ్రామంలో గురువారం ఆంజనేయస్వామి ఆలయంలో దంపతులు మనీషా రాజు, కూతురు రిషిక చేతుల మీదుగా భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, దంపతులు మాట్లాడుతూ. పిల్లలకు చిన్నప్పటి నుండి దైవభక్తిపెంపొంది చాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని, భగవద్గీత చదవడం వలన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంచుకొవడంతో పాటు జీవితాన్ని మెరుగుపరుచుకొవడం, సమాజానికి సేవ చేయడం అనే మంచి అంశాలు భగవద్గీత గ్రంధం ద్వారా మెరుగు పరచుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో రిషిక కుటుంబ సభ్యులు నాయకులు,యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**



**టీ మీడియా,ఆగస్టు 7,పెద్దపల్లి :** చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు.కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు,సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ...చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్, స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, నేత కార్మికులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు

## జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్

**-ప్రజలకు సత్వరమైన సేవలు పై దృష్టి**





**టీ మీడియా, ఆగస్టు 7 మహబూబాబాద్ :**జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో,తహసిల్దార్, కార్యాలయాలు, ఫర్టిలైజర్ షాప్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానంగా హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, రైతులకు సంబంధించి ఎరువుల నాణ్యత, ప్రజలకు సత్వరమైన సేవలు పై ప్రత్యేక దృష్టి పెట్టి పారదర్శకంగా కార్యకలాపాల నిర్వహణకు శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన విధులను క్రమం తప్పకుండా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమున్న చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్లకు అందుబాటులో వైద్యులు ఉండాలని, ప్రతి ఒక్కరి ఆరోగ్య నివేదికలు సిద్ధం చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రానున్న రోజుల్లో నిర్వహించే నూలు పురుగు దినోత్సవం, బోదకాలు నివారణ కార్యక్రమం మందుల పంపిణీ షెడ్యూల్ ప్రకారం సంబంధిత సిబ్బందితో విజయవంతం చేయాలని ఆదేశించారు, ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు,ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాల ను తనిఖీ చేసి భూభారతి పైల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల ఫైల్లు, పౌరులకు అందే సేవలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని వారికి సూచించిన ప్రకారం సేవలు అందించాలని ఆదేశించారు .మండల కేంద్రంలోని కిషన్ నాయక్ అగ్రి మాల్ సీడ్స్, స్టాక్, తనిఖీ చేశారు.రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు, మందులు, ఫర్టిలైజర్స్ తదితర స్టాకును అందుబాటులో ఉంచాలని నాణ్యమైన విత్తనాలను అందించాలని, రైతు వివరాలు సేకరించి ఆన్లైన్ ద్వారా మాత్రమే ఫర్టిలైజర్స్ ను అమ్మకాలు జరపాలని, సూచించారు, జిల్లాలో డిమాండ్ కనుగుణంగా రైతులకు కావలసిన యూరియా, డిఏపి, తదితర ఫర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయని రైతుల వివరాల ద్వారా ఇప్పటికే సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు. నిత్యం వ్యవసాయ శాఖ అధికారులు విస్తరణ అధికారులు సంబంధిత టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు, కల్తీ ఎరువులు, ఫర్టిలైజర్స్ అమ్మకాలు జరిపితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై దృష్టి పెట్టినందున, అందుకు అనుగుణంగా వసతి గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన రుచికరమైన వేడి, వేడి ఆహారాన్ని అందించాలని,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనాన్ని వడ్డించాలని సూచించారు .పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థినిల యొక్క ఆరోగ్య, మానసిక స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు,.అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సిలింగ్నిర్వహించాలన్నారు,ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## యూరియా కోసం

# రైతుల తిప్పలు

- సొసైటీ ఆఫీసుల వద్ద పడిగాపులు
- గంటల తరబడి క్యూలలో వేచివుండే పరిస్థితి




**టీ మీడియా,ఆగస్టు7,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో ఖరీఫ్ సాగు ఉధృతంగా కొనసాగుతున్న వేళ యూరియా కొరత రైతులకు తలనొప్పిగా మారింది. మండలంలో రైతులు సొసైటీ ఆఫీసుల వద్ద తెల్లవారుజాము నుండే క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా సరిపోయేంత యూరియా సరఫరా లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఒకపక్క వరి నాట్లు పడుతున్న వేల,పత్తి పూత పిందె దశకి చేరుకున్న వేళ సకాలంలో యూరియా వేసే అవసరం ఉన్నా, యూరియా ఎరువు అందక సాగు నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తోంది.ఉదయం 5 గంటలకే వస్తే , మధ్యాహ్నం అయినా ఒక బస్తా చేతికి రావటం కష్టమైపోతుందని రైతులు వాపోతున్నారు. ఎడారిలో త్రాగు నీటి కోసం ఎదురుచూసినట్లు యూరియా కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ఎరువుల సరఫరాలో పారదర్శకత, సకాలంలో అందుబాటులో ఎరువులు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకపక్క ప్రైవేటు దుకాణాలలో యూరియా దొరకపోవడంతో రైతులు చేసేదేమీ లేక సహకార పరపతి సంఘాలకు పరుగులు పెడుతున్నారు. మండలం మొత్తంలో ఒక్క సహకార పరపతి లోనే యూరియా లభించడంతో చేసేదేమీ లేక రైతులు వ్యవసాయ పనులు వదిలేసి యూరియా కోసం క్యూ లైన్లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం ఐదు గంటలకు వచ్చిన రైతులు యూరియా దొరకక రెండో రోజు కూడా లైన్లో నిలబడితే తప్ప దొరకని పరిస్థితి సింగరేణి మండలంలో నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా నిలువలు ఉండేలా కొరత లేకుండా చూడాలని రైతులు వాపోతున్నారు.

## కాలుష్య రహిత వాహనాల పై దృష్టి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,**



**టీ మీడియా,ఆగస్టు 7,పెద్దపల్లిబ్యూరో** :కాలుష్య రహిత వాహనాల వినియోగంపై మనమంతా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్త్రీ నిధి ద్వారా సెర్ప్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన గంగభవాని గ్రామాఖ్య సంఘంలోని ధనలక్ష్మి స్వశక్తి సంఘ సభ్యురాలు ఏడెల్లి రజిత భర్త: తిరుపతి కి, 3 లక్షల రూపాయల రుణం మంజూరు చేసి ఎలక్ట్రికల్ ఆటో కొనుగోలు చేయించడం జరిగిందని అన్నారు.పర్యావరణానికి దొహద పడేలా కాలుష్య రహిత వాహనాలను ఇక ముందు అందరూ కొనుగోలు చేసేలా చూడాలని,అలాగే స్వశక్తి సంఘాల సభ్యులను మైక్రో ఫైనాన్స్ సంస్థ ల భారిన పడకుండా స్త్రీ నిధి రుణాలను ఎక్కువ మొత్తం లో వినియోగించుకోవాలని సూచించారు.స్త్రీ నిధి లో బకాయి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, 100% రికవరీ ఉండేలా చూడాలని సంస్థ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, సెర్ప్,స్త్రీ నిధి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయం కోసం ముందడుగు వేయాలి..

**ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్**




**టీ మీడియా,ఆగస్టు 7,రామగుండం ప్రతినిధి:** అంతర్గం మండలంలో, విమానాశ్రయం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరుతూ, రామ గుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్,పెద్దపల్లి నియోజక వర్గ శాసనసభ్యులు విజయ రమణ రావు, కలిసి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిని న్యూఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు పెద్దపల్లి జిల్లా భౌగోళికం,పరిశ్రమలు, జనాభా వృద్ధి, రవాణా అవసరాలు తదితర అంశాలను మంత్రి కి వివరించి, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాలో వాణిజ్య, పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. కేంద్ర మంత్రి ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణించారని,అవసరమైన సాంకేతిక పరిశీలనల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ చర్యలతో పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి మరింత ఊపునిచ్చే అవకాశం ఉందని శాసనసభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన అధికారి



**టీ మీడియా , ఆగస్టు 7 ,వనపర్తి ప్రతినిధి :**గట్టు ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర ఉన్న 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన 108 జిల్లా అధికారి డి రత్నమయ్య. వీధిలో భాగంగా గురువారం గట్టు 108 అంబులెన్స్ లోని రికార్డులు పరిశీలించడం జరిగింది. అలాగే ఆక్సిజన్, మెడికల్ ఎక్విప్మెంట్ మెడిసిన్స్ చెక్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గట్టు మండల ప్రజలందరూ అత్యవసర పరిస్థితుల్లో 108 కాల్ చేసి వినియోగించు కోవాల్సిందిగా కోరడమైనది.108 అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది.108 కి కాల్ చేసిన ప్రతి ఒక్కరికి దగ్గరకు మా సిబ్బంది తక్షణమే బయలుదేరి 10 నుంచి 15 నిమిషాలలో సేవలందించడానికి సిద్ధంగా ఉంది అన్నారు.

## కలుషితమైన మిషన్ భగీరథ నీరు



**టీ,మీడియా, ఆగష్టు 7,ఎండపల్లి:** మండలకేంద్రంలో కలుషితమైన నీరునుఅందిస్తున్న మిషన్ భగీరథ అధికారులు. ఇంటింటికి నల్ల కనెక్షన్ కార్యక్రమాన్ని గత ప్రభత్వం ప్రవేశ పెట్టింది కానీ మిషన్ భగీరథ అధికారులు మాత్రం కలుషితమైన నీరును గ్రామస్థులకు అందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే కేంద్రంలోని మార్కెండయ్య గుడికి వెళ్లేదారిలో రోడ్డు పక్కన వున్న మిషన్ భగీరథ నీటి పైపులు పగిలి నెలలు గడుస్తున్నాయి. లికేజిల ధ్వార వెళ్తున్న నీరు పక్కన వున్న పంట పొలాలల్లకు వెళ్లడం కాకుండా, కొంతమంది బహిర్భుమికి వెళ్లేవారు ఆ నీటిని మలినం చేయడమే కాకుండ పశువులు సైతం దాహం తీర్చుకుంటున్నాయి. అయినా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మిషన్ భగీరథ అధికారులు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులే కాకుండా ఇ కలుషితమైన నీరు ధ్వార మరెన్నో జబ్బులు వస్తాయని మిషన్ భగీరథఅధికారులు స్పందించి పైపులైన్లు మరమ్మత్తు చేపించి మంచి నీరునుఅందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎన్నికల్లో బిజెపిని ఆదరించాలి



**టీ మీడియా ,ఆగస్టు 7 ,వనపర్తి ప్రతినిధి :**వనపర్తి పట్టణంలో 24వ వార్డు పీర్లగుట్ట,బందార్ నగర్ కాలనీ బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు నిరక్షరాసులను గురిచేసిందని తెలియజేయడం జరిగింది. మోడీ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు ఉచితంగా బ్యాంకు అకౌంట్ ఇవ్వడం జరిగింది. స్వచ్ఛభారత్ కింద మరుగు దొడ్లను నిర్మించడం జరిగింది.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేయడం జరిగింది.24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి తిరుమలేష్ మాట్లాడుతూ మోడీ 11 ఏళ్ల పానాలలో 24వ వార్డులో అభివృద్ధికి 14 ఫైనాన్స్ కింద సీసీ రోడ్లు డ్రైనేజ్ కొరకు 11 లక్షల రూపాయలు కేంద్రం నిధులు ఇవ్వడం జరిగింది. 15 ఫైనాన్స్ కింద సిసి రోడ్లు డ్రైనేజీ కొరకు 16 లక్షల రూపాయలు కేంద్రం నిధులు ఇవ్వడం జరిగింది.15త్ ఫైనాన్స్ కింద 24 వ వార్డులో మహిళా కమ్యూనిటీ భవనం కోసం 16 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.1.ఈ కార్యక్రమంలో బిజెపి శ్రీశైలం, కేతూరి బుడ్డన్న, శ్రీనివాస్ గౌడ్ ర్ సుమిత్రమ్మ, సుగురు రాములు,దంతోజి నవీన్ కుమార్,కాటమొని కృష్ణ గౌడ్,రాయన్న సాగర్, విజయ్ కుమార్, మోహన్ సాగర్ రవి, ఉందకోటి అంజి, ఉపేందర్ , చందు,శివ, చేన్నరాయుడు అధ్యక్షులు నీలేష్ సింగ్, నంద,కార్తీక్, పులిపాటి అంజి, గుంటి శివకుమార్ సాగర్ పాల్గొన్నారు.

## రాజుపేటలో సింగరేణి వైద్య శిబిరం



**టి మీడియా, ఆగస్టు 7, పినపాక ప్రతినిధి:**సింగరేణి సేవా సమితి, వైద్య విభాగం ఆధ్వర్యంలో గురువారం మణుగూరు మండలంలోని రాజుపేట లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 74మంది గ్రామ ప్రజలకు, వృద్ధులకు, విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు నయం చేసే బిపి, షుగర్ టాబ్లెట్లను వృద్ధులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్యురాలు మణి , ఏరియా హాస్పిటల్ సిబ్బంది రూప శ్రీ, సేవా సమితి కోఆర్డినేటర్ మారేశ్వర రావు, రాము, రవి పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్**



**టీ మీడియా,ఆగష్టు 7 ,ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోనితమ్మినేని సుబ్బయ్య భవనంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డివిజన్ కమిటీ సమావేశం పాలేరు డివిజన్ అధ్యక్షుడు వరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ.... విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తయిన అధ్యాపకులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న కళాశాలలో సైతం ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. వెంటనే ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించి అన్ని కళాశాలలో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. ప్రజా పరిపాలనా అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై పట్టించుకోకపోవడం సిగ్గుచేటు, వెంటనే పెండింగ్లో ఉన్న రూ.8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలి అని కోరారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శీలం ఉమేష్, హరీష్, డివిజన్ నాయకులు రణధీర్, సమీర్, శశాంత్ , వరుణ్ , వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్లు, సబ్బులు పంపిణీ

**-పరిశుభ్రత పై అవగాహన**




**టీ మీడియా,ఆగష్టు 7 కామేపల్లి:** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు వాటర్ బాటిల్లు, సబ్బులు,కోల్గేట్ పేస్టులను గురువారం పంపిణీ చేశారు. 5-10 సంవత్సరాల విద్యార్థుల కు మంచినీరు,పరిశు భ్రత,మ రుగుదొడ్డి,హైజీన్ పెంచేందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు.ఈ ప్రోగ్రామ్ ను ఒంటరి యో టీచర్స్ ఫెడరేషన్- ఇంటర్నేషనల్ అసిస్టెన్స్ కమిటీ, కెనడా వారి ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా చార్డు సంస్థ చైర్మన్ సామల బాబు విద్యార్థు ల హైజిన్ మెయింటెనెన్స్, శుభ్రమైన దుస్తులతో పాఠశాలకు రావడం కొరకు సంసిద్ధత వంటి అంశాలను వివరించారు.చార్డ్ వైస్ చైర్మన్ గుడిచుట్లా రామనాధం, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు యశోద,ప్రముఖ సామా జికవేత్త,జాతీయ ఉత్తమ అవా ర్డు గ్రహీత చిలుముల రమేష్,ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జర్పల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైళ్లను పునరుద్ధరించాలి

**-రైల్వే సహాయ మంత్రికి వినతి పత్రం**



**టి మీడియా, ఆగస్టు 7, పినపాక ప్రతినిధి:**మణుగూరు నుండి బయలుదేరే రైళ్లను పునరుద్ధరించాలని కోరుతూ గురువారం న్యూఢిల్లీలో రైల్వే , ఆహార ప్రాసెసింగ్, పరిశ్రమ శాఖల సహాయక మంత్రి రవనీత్ సింగ్ బిట్టును పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో కూనవరం లో రైల్వే స్టేషన్ నూతన నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేయాలని, కొత్తగూడెం నుండి అదనపు రైల్వే లైన్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## భరోసా అవగాహన సదస్సు



**టీ మీడియా,ఆగస్ట్ 7, మహబూబాబాద్ :** జడ్పీహెచ్ఎస్ కంకర బోర్డ్ హైస్కూల్ మహబూబాబాద్ నందు షీ టీం భరోసా, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్,డ్రగ్స్, మత్తు పదార్థాలు, మైనర్ డ్రైవింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ సి టీం ఎస్సై సునంద అన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మహబూబాబాద్ లో దాదాపు 220 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ మాలోత్ కోటియా నాయక్ మరియు హైస్కూల్ అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేష్భరోసా స్టాఫ్ జోష్న, రేణుక పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం



**టీ మీడియా ఆగస్టు 7 కామేపల్లి:**కామేపల్లి, మండల పరిధిలోని ఆశ్రమ బాలికల వసతి గృహమును కామేపల్లి ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష మరియు వైద్య సిబ్బంది సందర్శించి పిల్లలకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న పిల్లలకు ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగినది. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ రక్తహీనత,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన మంచినీరు త్రాగుట, కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా తలుపులకు కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయుటవేడివేడి ఆరు పదార్థాలను తీసుకొనుట ఆహార పదార్థాలపై ఈగలు దోమలు వాళ్ల కొండ చర్యలు తీసుకోవాలని డ్రైనేజీ సిస్టం మెరుగుపరచాలని హాస్టల్ వార్డెన్ గారికి తెలియజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్లు హెచ్ ఇ ఓ, రాధాకృష్ణ గారు సూపర్వైజర్, వెంకటరమణ మరియు ఉష హాస్టల్ వార్డెన్ స్వర్ణలత అశ్విని స్టాఫ్ నర్స్ హాస్టల్లోని టీచర్స్ స్టాఫ్ మరియు పిల్లలు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మైనారిటీ నేత గౌసుద్దీన్



**టీ మీడియా,ఆగస్టు 7,సింగరేణి (కారేపల్లి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)ను బీఆర్ఎస్ మైనారిటీ జిల్లానాయకులు కారేపల్లికి చెందిన షేక్ గౌసుద్దీన్ కలిశారు. గురువారం హైదారాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన గౌసుద్దీన్ జిల్లాలో పార్టీ పరిస్థితి, మైనారిటీల సంక్షేమంపై ప్రభుత్వ వివక్షతను వివరించారు. బీఆర్ఎస్ పటిష్టంగా ఉందని కార్యకర్తలను ఉత్సహ పరిచే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. దీనిపై కేటీఆర్ స్పందించి గౌసుద్దీన్ ను అభినందించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఇంజనీరింగ్ నభ్యసిస్తున్న గౌసుద్దీన్ కుమార్తె షేక్ మదీనా కౌసర్ ను కేటీఆర్ అభినందించి కళాశాలలో మెస్ చార్జీలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ల్యాఫ్‌ట్యాఫ్‌ను అందజేశారు. కేటీఆర్ దాతృత్వానికి గౌసుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో మైనార్టీ నాయకులు ఖలీలుల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## యూటీ పనులను పరిశీలించిన -ఇరిగేషన్ శాఖ సీఈ,ఎస్ఈ



**టీమీడియా,ఆగస్టు7,పాలేరు ప్రతినిధి :** పాలేరు సాగర్ ఎడమ కాలువ వద్ద రూ .14 కోట్లతో నిర్మిస్తున్న య్యూటీ (అండర్ టన్నెల్) పనులను గురువారం ఇరిగేషన్ శాఖ సీఈ,ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను గుత్తేదారు గోపాలరావు మూడు షిఫ్టో పగలు, రాత్రి తేడా లేకుండా పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేశారని మిగిలిన చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ అధికారి



**టీ.మీడియా,ఆగస్టు7,అలంపూర్ :** గద్వాల అలంపూర్ మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో డిప్యూటీ ఇంజినీర్ శ్రీకాంత్ నాయుడు ప్రైవేట్ కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాలకు వెళ్తే అలంపూర్ మున్సిపాలిటీలోకి సంబంధించి ఎంబీ మెజర్మెంట్ రికార్డు చేసే విషయంలో సంబంధిత కాంట్రాక్టర్ నుండి డీఈ శ్రీకాంత్ నాయుడు లంచం డిమాండ్ చేశారు.సుమారు నాలుగు లక్షలకు సంబంధించిన పని కోసం త్రీ పర్సెంట్ లంచం కావాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా 11 వేల రూపాయలు ఇవ్వాలని కోరగా అందుకు ఇష్టపడని ప్రైవేట్ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు లంచం ఇస్తుండగా డీఎస్పీ తమ సిబ్బందితో గురువారం ఇరిగేషన్ కార్యాలయం పై దాడి చేశారు. ఈ దాడిలో ఇన్స్పెక్టర్ ఎండీ ఖాదర్ జిలానీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ



**టీ.మీడియా,ఆగస్టు7,మధిర :** మధిర సివిల్ కోర్టు భవన నిర్మాణానికి ఖమ్మం జిల్లా జడ్జి జి.రాజగోపాల్ గురువారం భూమి పూజ చేశారు. కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 24 కోట్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో మదిర సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి, జూనియర్ సివిల్ జడ్జి దీప్తి, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మునిగిన హైదరాబాద్

## కుండపోత వర్షం , భారీగా ట్రాఫిక్ జామ్



- **అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం**

**టీ.మీడియా,ఆగస్టు7,హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ నగరంలో సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. నల్లని మబ్బులు కమ్ముకుని కుండపోత వర్షం కురిపించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, ముషీరాబాద్, ఎల్‌బీనగర్, అబ్దుల్లాపూర్‌మెట్, రామంతాపూర్, ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడ తదితర ప్రాంతాల్లో వర్షపు జల్లులు పడుతున్నాయి. సాయంత్రం మేఘావృతమైన వాతావరణం చల్లబడి వర్షపు జల్లులు కురిసాయి. మరోవైపు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కూడా వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో రోడ్లపై నీరు పొంగిపొర్లింది. వరదనీటితో ట్రాఫిక్?కు అంతరాయం కలిగింది. సాయంత్రం కురిసిన వర్షంతో పాఠశాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు, ఆఫీసుల నుంచి ఇంటికి పయనమైన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**ట్రాఫిక్ చక్రబంధంలో సైబర్‌సిటీ :** రోడ్లపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సైబరాబాద్? సిటీ ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంది. మరోవైపు మాదాపూర్, హైటెక్‌సిటీ, ఐకియా, బయోడైవర్సిటీ, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్ నుంచి జూబ్లీహిల్స్, కొండాపూర్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు.భారీ వర్షంతో రహదారులపై నిలిచిన వాహనాలు : నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురవడంతో ఎక్కడికక్కడ జలమయమైంది. దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపై వాహనాలు నిలిచిపోయాయి. రాయదుర్గం, బయోడైవర్సిటీ చౌరస్తాలో ట్రాఫిక్?కు అంతరాయం కలిగింది. టోలిచౌకిలో ట్రాఫిక్?కు అంతరాయం ఏర్పడింది. జీడిమెట్ల, సుచిత్రలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాగారంలో గాలితో కూలితో భారీ వర్షం కురిసింది. విద్యుత్? సరఫరా కూడా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బేగంబజార్?, గౌలిగూడ బస్తీలలో వరదనీరు నిలిచిపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. హిమాయత్‌సాగర్‌కు వరద : హైదరాబాద్? నగరవ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో హిమాయత్‌సాగర్‌కు వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు హిమాయత్ సాగర్ గేట్లు తెరిచి మూసీ నదిలోకి నీటిని విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను సంబంధిత అధికారులు అప్రమత్తం చేశారు. సహాయం కోసం 040-21111111 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

### భారీ వర్షాల దృష్ట్యా సీఎం కీలక ఆదేశాలు

భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 2 రోజులు వర్షాలు కురుస్తాయనే సమాచారం దృష్ట్యా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా విభాగాల అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆయన సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి సహాయం అవసరమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.నాలుగు రోజులు భారీ వర్షాలు : దక్షిణ తెలంగాణ జిల్లాల్లో 4 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయంది. హైదరాబాద్‌లో రేపు తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. హైదరాబాద్‌లో అర్ధరాత్రి 12లోపు మరోసారి వర్ష సూచన ఉందని తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్?, రంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్? హెచ్చరికలను జారీ చేసింది.హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షాలకు పలుచోట్ల ఇళ్లలోకి వరద నీరు చేరింది. సోమాజిగూడ అంబేద్కర్‌నగర్, అమీర్‌పేటలో మోకాళ్ల లోతు వరద ప్రవహించింది. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో సామగ్రి నీటమునిగింది. కాలనీల్లో బైకులు నీటిలో మునగగా, పంజాగుట్ట శ్రీనగర్ కాలనీలో బైకు కొట్టుకుపోయింది.




### శ్రీధర్ బాబు ఆదేశాలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇంఛార్జి మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వరద సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలించాలన్న మంత్రి రాత్రంతా వర్షం పడే సూచనలున్నందున ప్రజలెవరూ బయటకు రావద్దని కోరారు. నీళ్లు నిలిచే ప్రాంతాలను మ్యాపింగ్ చేసి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం

**-ఎం సి హెచ్ అధికారి డాక్టర్ సారంగం**




**టి మీడియా ,ఆగస్టు 7, మహబూబాబాద్:**డాక్టర్ బి. రవి రాథోడ్ (జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి) ఆదేశానుసారం, తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ( హెచ్ సి ఎం ) అధికారి డాక్టర్ సారంగం, గవర్నమెంట్ బిఎస్సి నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ మరియు యూపీఎస్సీ ప్రాథమిక కేంద్రం వైద్య సిబ్బందితో తల్లిపాల వారోత్సవాలు పాలిచ్చే తల్లులందరికీ, తల్లిపాల ప్రాముఖ్యతను, డాక్టర్ సారంగం వివరిస్తూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం అని అమృతం లాంటివని, ప్రసవం కాగానే తల్లిపాలు పట్టించవలసిందిగా తల్లులకు అవగాహన కల్పించారు.తల్లిపాల ప్రాముఖ్యత, మాతృశిశు ఆరోగ్యంపై అవగాహన పెంపు, తల్లిపాలు ఇవ్వడంలో తల్లుల్ని ప్రోత్సహించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు, ఆసుపత్రులలో మాతృశిశు ఆరోగ్య శిబిరాలు (ఏ డబ్ల్యు డబ్ల్యు )మరియు (ఏఎన్ఎం )ల ద్వారా ఇంటింటి ప్రచారం తల్లులకు పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, తల్లిపాలు శిశువుకు మొదటి వ్యాక్సిన్ లాంటివి. ఇవి శిశువుని వివిధ వ్యాధుల నుంచి రక్షిస్తాయి. మాతృత్వాన్ని కలిగి ఉన్న ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ లీలా మాట్లాడుతూ, ప్రసవం, గానే తల్లులు, మురిపాలు పట్టించవలసిందిగా తల్లులకు విజ్ఞప్తి చేశారు.బీఎస్సీ నర్సింగ్ స్టూడెంట్స్, రోల్ ప్లే ద్వారా, చాట్ ద్వారా, నాటిక ద్వారా, తల్లులకు, పాలిచ్చే పద్ధతులు, తల్లిపాల విశిష్టత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ లోకియా హెచ్ఈఓ, యూపీఎస్సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, సిహెచ్ఓ శ్రీనివాస్, యుపిఎస్సి వైద్య సిబ్బంది, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు




**టీ.మీడియా,ఆగస్టు7,చింతూరు:**ప్రపంచ తల్లిపాలు వారోత్సవాన్ని పురస్కరించుకుని సిహెచ్‌సి చింతూరులో ఆగస్టు 1 తేది నుండి 7 తేది వరకూ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లులు, ఆశా, ఎఎన్ఎంలు, సిబ్బందితోతల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన పెంచడంపై దృష్టి సారించింది. ఈ కార్యక్రమం డాక్టర్ ఎం వి కోటిరెడ్డి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో , డా పుల్లయ్య డిప్యూటి డి ఎం ఎచ్ ఓ ముఖ్య అతిధి గా విచ్చేశారు, ఈ కార్యక్రమంలో పిల్లల వైద్యుడు డాక్టర్ బి. మహేష్ ఎస్ ఎన్ సి యూ మెడికల్ ఆఫీసర్, తల్లిపాలు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను, సరైన పోషణ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. తల్లి, బిడ్డ ఇద్దరికీ తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు అవగాహన సరైన తల్లిపాలు ఇచ్చే పద్ధతులను ప్రోత్సహించడం, తల్లిపాలు ఇచ్చే తల్లులకు సలహా ఇవ్వడంలో ఆశా, ఎఎన్ఎంలు, సిబ్బంది ఉండాలని చెప్పటం జరిగింది. తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు పద్ధతులపై స్పష్టత, ప్రశ్నోత్తరాల సెషన్ నిర్వహణ , తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి, సరైన తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మెరుగైన పద్ధతులు పాటించడం, పోషకాహార ప్రయోజనాల వల్ల తల్లిపాలు ఆరోగ్యకరమైన పెరుగుదల, అభివృద్ధికి అవసరమైన పోషకాలను అందిస్తాయి అని అలగే తల్లిపాలు ఇవ్వడం తల్లి, బిడ్డ మధ్య భావోద్వేగ బంధాన్ని ప్రోత్సహిస్తుందని, ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని, అవి తల్లిపాలు ఇవ్వడం ప్రసవానంతర నిరాశ, కొన్ని క్యాన్సర్లు, తల్లులలో ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, శిశువులలో ఎస్ ఐ డి ఎస్, సాధారణ బాల్య అనారోగ్యాల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ డాక్టర్ ఏం వి కోటిరెడ్డి , డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ డాక్టర్ పుల్లయ్య , డా బి మహేశ్ ఎస్ ఎన్ సి యూ మెడికల్ ఆఫీసర్, డా రమణరావు గైనిక్, డా భరద్వాజ్ డా శశికళ గైనిక్, డా స్పందన, పోస్నాటల్ విమెన్స్, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ ఎచ్ పి లు, సిబ్బందికి పాల్గొన్నారు.

## గుండెపోటుతో హైకోర్టు న్యాయవాది మృతి



**టీ.మీడియా,ఆగస్టు7,కారేపల్లి :** హైకోర్టు న్యాయవాది, ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పరస అనంత నాగేశ్వరరావు (45) గుండెపోటుతో గురువారం మరణించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విధుల్లో భాగంగా నాగేశ్వరరావు హైదరాబాద్‌లోని హైకోర్టుకు వెళ్లాడు. కోర్టు ఆవరణలో కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా చాతిలో నొప్పితో పాటు గుండెపోటు రావడంతో కోర్టు ప్రాంగణంలోని కుప్పకూలాడు. తోటి లాయర్లు, సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడు. అనంత నాగేశ్వరరావు అకాల మరణం పట్ల గ్రామంలో విశాద ఛాయలు అలుముకున్నాయి. నాగేశ్వరరావుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

### పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ ఖమ్మంలో...

# భారీ సంఘీభావ ర్యాలీ

- ర్యాలీకి తరలివచ్చిన ఖమ్మం ప్రజలు
- పెవిలియన్ గ్రౌండ్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ
- భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు










**టీ.మీడియా,ఆగస్టు7, ఖమ్మం బ్యూరో :** పాలస్తీనా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు గురువారం ఖమ్మం నగరంలో ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న జాతి హనన చర్యలకు నిరసనగా భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో వేలాది మంది పాల్గొని పాలస్తీనాకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు రాజకీయ చైతన్యానికి నిలయమైన ఖమ్మంలో జరిగిన ఈర్యాలీ సుమారు రెండు కిలోమీటర్లు సాగింది పెవిలియన్ గ్రౌండ్ నుంచి జిల్లాపరిషత్ వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో నగరంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని తన సంఘీభావం ప్రకటించారు ప్రత్యేకించి డాక్టర్లు , లాయర్లు , వ్యాపారులు , రాజకీయ పార్టీల ప్రముఖులు , యువజన, విద్యార్థి సంఘాలు , జర్నలిస్టులు ఈ ర్యాలీలో పాల్గొనడం విశేషం. ప్రైవేట్ స్కూళ్ళు, కాలేజీల పిలుపు మేరకు వేలాది మంది విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నా సిపిఐ , సిపిఎం , మాస్ లైన్, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనలో అగ్రభాగాన నడిచారు.

వివిధ మైనారిటీ సంస్థలకు చెందిన మహిళలు, యువకులు జాతీయ జెండాలు, పాలస్తీనా జెండాలతో సంఘీభావం ప్రదర్శిస్తూ 'సేవ్ గాజా' అనే నినాదంతో హోరెత్తించారు. వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు పెద్ద ఎత్తున ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ ర్యాలీలో నడిచారు. మార్చ్ ఫర్ హ్యూమానిటీ పేరుతో గాజాలో పాలస్తీనా జాతి హననానికి ఇజ్రాయెల్ చేస్తున్న దుశ్చర్యలను ఖండించారు. నెతన్యాహుని యునైటెడ్ నేషన్స్ యుద్ధ నేరస్తునిగా ప్రకటించిందనీ, ఇజ్రాయెల్ సైన్యాలు గాజాలో మానవతా సాయాన్ని కూడా అందకుండా చేస్తుందనీ, ఆహార పదార్థాలు, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు గురిచేస్తుందనీ వివరించారు.

ఆసుపత్రులు, స్కూళ్ళు నివాస స్థలాలపై బాంబులు కురిపించి వందలాది మంది డాక్టర్లను, వేలాది మంది పసిపిల్లలను చంపిన ఇజ్రాయెల్ చర్యలను ర్యాలీలో ఖండించారు. తక్షణమే యుద్ధాన్ని ఆపివేయాలనీ, గాజాలో ఆహార పదార్థాలు, మందులు, మానవతా సాయాన్ని పునరుద్ధరించాలనీ ఈ ప్రదర్శన డిమాండ్ చేసింది. ఈ ర్యాలీలో ప్రైవేట్ స్కూళ్ళు, కాలేజీల నాయకులు మువ్వా శ్రీనివాసరావు, కాంతారావు, వీరారెడ్డి, శేషగిరి, మతీన్, రవిమారుత్, రమణారావు, ప్రసాద్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఐఎంఎ అధ్యక్షులు కంబంపాటి నారాయణ రావు, జి.వి.జగదీష్, రవీందర్, నాగమణి, గోపీనాథ్, రహానా, కృష్ణరావు, భారవి లు పాల్గొన్నారు. లాయర్లు జక్కంపూడి నాగేశ్వర రావు, తిరుమల రావు, శేషగిరి, విప్లవ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ కేంద్ర నాయకులు అజీజ్ పాషా, జిల్లా కార్యదర్శి దండి సురేష్ , సిపిఎం నున్నా నాగేశ్వర రావు డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, కాంగ్రెస్ పార్టీ మొక్కా శేఖర్ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి పి.నాగరాజు , గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్ , మాస్ లైన్ రాష్ట్రనాయకులు పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు , న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు ఆవునూరి మధు , జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ , జమాతే ఇస్లాం జిల్లా అధ్యక్షులు జైనూల్ పాష, మహ్మద్ ఇలియాస్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ ఇంకా అనేక మంది ప్రసంగించారు.ఈ ర్యాలీ నిర్వహణలో విద్యార్థి సంఘ నాయకులు రామకృష్ణ, వెంకటేష్, ప్రవీణ్, మస్తాన్లు యువజన సంఘాల నాయకులు బషీర్, శివరామ కృష్ణ, పుల్లయ్య, రాకేష్ మహిళా సంఘాల నాయకులు బండి పద్మ, పోటు కళావతి, ఝాన్సీ, లక్ష్మి పౌర హక్కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు గద్దం లక్ష్మణ్, జర్నలిస్ట్ నాయకులు, సంఘీభావ కమిటీ సభ్యులు కాకి భాస్కర్, విజయ్, బండారు రమేష్, ప్రసేన్, సీతారాంలు పాల్గొన్నారు.